# ఆంధ్రప్రదేశ్ పంచాయతీరాజ్ డిప్లొమా ఇంజనీర్ల సంఘం

**(Recog. by Govt. of AP G.O.Ms.No. 598, Dt. 08-09-1980)**

టంకసాల కల్యాణమండపం, ఎనికెపాడు, విజయవాడ, కృష్ణా జిల్లా.

| | | |
|---|---|---|
| ఎస్. రియాజ్ అహ్మద్<br>*అధ్యక్షుడు* | జి. హనుమంతరావు<br>*ప్రధాన కార్యదర్శి* | ఎ. రాంబాబు<br>*ఆర్థిక కార్యదర్శి* |


## 21.8.2016న, రాజమండ్రిలో జరిగిన రాష్ట్ర కార్యవర్గ సమావేశము మినిట్స్

తేది: 21-8-2016

రాష్ట్ర కార్యవర్గ సమావేశానికి విచ్చేసిన ఆఫీసు బేరర్లు, సభ్యులకు తూర్పు గోదావరి జిల్లా అధ్యక్షులు డి. వీరభద్రరావు స్వాగతం పలికారు.

సమావేశం ప్రారంభంలో ఇటీవలె మరణించిన 1) జె.సి. సుబ్బారాయుడు, ఎ.ఇ., అసోసియేట్ ప్రెసిడెంటు, కడపజిల్లా; 2) ఎ. రాధాకృష్ణమూర్తి, ఎ.ఇ., కర్నూలు జిల్లా మాజీ అధ్యక్షులు; 3) బి.సి.ఎల్. బాబయ్య, ఎ.ఇ. కర్నూలు; 4) మహబూబ్‌బాషా, ఎ.ఇ., కర్నూలు; 5) రంగారావు, ఎ.ఇ., కర్నూలు తదితరులకు రెండు నిమిషాలు మౌనం పాటించి నివాళులు అర్పించారు.

సమావేశానికి ఎస్‌కె. రియాజ్ అహ్మద్ అధ్యక్షత వహించారు. క్రితం ఇ.సి. సమావేశం అనంతరం జరిగిన పరిణామాలను వివరించారు.

ఎపిపిఎస్‌సి ద్వారా 319 ఎ.ఇ.లను డైరెక్టు రిక్రూట్‌మెంటు చేయడానికి ప్రతిపాదనలు పంపగా పంచాయితీరాజ్ శాఖ మంత్రికి, ప్రిన్సిపాల్ సెక్రటరీకి రిప్రజెంటేషన్ ఇవ్వడం జరిగిందని తెలిపారు.

రిక్రూట్‌మెంట్‌లో 70:30 నిష్పత్తి ప్రకారం ఖాళీలు లెక్కించకుండా 50:50 ప్రకారం లెక్కించడం తప్పు అని ప్రభుత్వానికి తెలిపామన్నారు. ఈ విషయంలో అవసరం అయితే న్యాయస్థానానికి వెళతామన్నారు. డిప్యూటీ ఇ.ఇ. ప్రమోషన్లలో 1:3 కేడర్ స్ట్రెంగ్త్ అమలుచేయడానికి ముఖ్యమంత్రిని, పంచాయితీరాజ్ మంత్రిని ఒప్పించడానికి ప్రయత్నాలు చేస్తున్నామన్నారు. జెఎసి నాయకుల సహకారం కోరామన్నారు.

రోజువారీ వ్యవహారాల్లో జిల్లా కలెక్టర్ల జోక్యం ఎక్కువై ఇంజనీర్లు మానసిక ఒత్తిడికి గురవుతున్నారని ప్రభుత్వానికి తెలిపామన్నారు. అడ్‌హక్ ఎ.ఇ.లుగా ప్రమోషన్లు పొందినవారికి పే ప్రొటెక్షనుకు సిఫారసు చేసే విషయం ఇఎన్‌సి వద్ద పెండింగులో వుందని తెలిపారు.

2004 సంవత్సరం వరకు రెగ్యులర్ ఎ.ఇ.లుగా ప్రమోషన్లు పొందిన ఎ.ఇ.లందరికీ సర్వీసు రెగ్యులరైజ్ చేసి, సీనియారిటీ లిస్టులు ఆమోదించాలని ఇఎన్‌సిని కోరామన్నారు. సూపర్ న్యూమరరీ పోస్టుల్లో పనిచేస్తున్న ఎ.ఇ.లకు జీతాలు చెల్లింపులో ఎదురైన సమస్యలను పరిష్కరించాలని ప్రభుత్వాన్ని కోరామన్నారు. ఫైనాన్సు డిపార్టుమెంటు నుండి వివరణ పెండింగులో ఉన్నది.

150 మంది టైంస్కేలు ఉద్యోగులకు 2013 పిఆర్‌సి నూతన స్కేళ్లు వర్తింపచేయాలని ప్రభుత్వాన్ని కోరామన్నారు. జెఎసిల ఈ విషయమై తీర్మానించినట్లు తెలిపారు.

సోషల్ ఆడిట్ కేసులు, విజిలెన్సు కేసులు, క్రమశిక్షణ కేసులు పెండింగులో వున్న ఎ.ఇ.ల వివరాలు అందజేస్తే త్వరగా పరిష్కారమవ్వడానికి ప్రయత్నిస్తామన్నారు.

- 10 సంవత్సరాల సర్వీసు పూర్తవకుండా డి.ఎమ్.గా ప్రమోషను పొందిన వర్క్ ఇన్‌స్పెక్టర్లకు పే ప్రొటెక్షను పై ఇఎన్‌సి నుండి ప్రభుత్వానికి నివేదిక పెండింగులో ఉన్నదని తెలిపారు.
- పిఐయు / పిఆర్ఐ డివిజన్లు కలిపివేసి అందరికీ పనిభారం సమానంగా వచ్చేట్లు చేయడానికి కృషి చేస్తామన్నారు.
- ఫీల్డులోని ఎ.ఇ.లను బయోమెట్రిక్ అటెండెన్సు నుండి మినహాయించాలని ప్రభుత్వాన్ని కోరామన్నారు.
- ఎమ్‌జిఎన్ఆర్ఇజిఎస్ నిధులలో 3% నుండి సాంకేతిక సహాయకులను నియమించుకోడానికి విధివిధానాలు ఇవ్వాలని ఇఎన్‌సిని కోరతామన్నారు.

- ప్రతి డిపిఆర్ తయారుచేయడానికి ఎ.ఇ.లకు కనీసం రూ. 15000 చెల్లించేందుకై ఉత్తర్వులు కోరుతామన్నారు. పైన పేర్కొన్న సమస్యలపై ప్రధాన కార్యదర్శి జి. హనుమంతరావు తాజా పరిస్థితిని వివరించారు.
- ప్రతి ఒక్క సభ్యుడు రూ. 200లు విధిగా చెల్లించి సంఘ పటిష్టతకు దోహదపడాలని ఫైనాన్సు సెక్రటరీ ఎ. రాంబాబు విజ్ఞప్తి చేశారు.
- జిల్లా బాధ్యులు ప్రత్యేక శ్రద్ధ తీసుకొని అన్ని సబ్ డివిజన్లకు వ్యక్తిగతంగా పోయి సభ్యులచే రూ. 200 సభ్యత్వాలను నవంబర్ మాసంలోపు కట్టించాలని కోరారు.

ఇంకా అంగన్‌వాడి భవనాలకు ఇస్తున్న 7 లక్షల రూపాయలు సరిపోవడం లేదని ఇంకా పెంచాలని ప్రభుత్వాన్ని కోరాలని పలువురు సూచించారు. అమరావతిలో సంఘం స్వంత భవన నిర్మాణం కోసం సభ్యులంతా ఆర్థికంగా తోడ్పాటు ఇవ్వాలని ప్రతిపాదించారు. సమావేశంలో ఈ క్రిందివారు పలు సూచనలు, సలహాలు ఇచ్చారు.

1) బి. కృష్ణమూర్తి, అసోసియేట్ ప్రెసిడెంటు
2) ఎస్.ఎల్. సోమయాజులు, ఆర్గనైజింగ్ సెక్రటరీ
3) యం. సత్యనారాయణ,
4) కె. శ్రీనివాస్, వైస్ ప్రెసిడెంట్
5) బి. ప్రసాదరావు, వైస్ ప్రెసిడెంట్
6) జి. కేశవులు, వైస్ ప్రెసిడెంట్
7) ఎ. చంద్రునాయుడు, జాయింట్ సెక్రటరీ
8) కె. రవీంద్ర, జాయింట్ సెక్రటరీ
9) పి. సుభాష్‌బాబు, అడ్వైజర్
10) పి. నరసింహులు, ప్రెసిడెంట్, శ్రీకాకుళం
11) కె.సి.హెచ్. మహంతి, సెక్రటరీ, శ్రీకాకుళం
12) డిఎస్‌కె ప్రకాష్‌రావు, సెక్రటరీ, విశాఖపట్టణం
13) డి. వీరభద్రరావు, ప్రెసిడెంట్, తూర్పు గోదావరి
14) జి. సోమేశ్వరరావు, ప్రెసిడెంటు, కృష్ణా
15) పి. సుబ్రహ్మణ్యం, సెక్రటరీ, ప్రకాశం
16) ఎస్‌డి. మున్వర్, ప్రెసిడెంటు, నెల్లూరు
17) ఎస్. హబీబ్, ప్రెసిడెంటు, కడప
18) ఎస్. ఈశ్వరయ్య, సెక్రటరీ, కడప
19) జి.ఎస్. గౌస్‌బాషా, సెక్రటరీ, కర్నూలు
20) ఎన్.వి. ఆంజనేయులు, ప్రెసిడెంటు, హెచ్‌ఓడి ఆఫీసు
21) ఎస్‌కె. మస్తానయ్య, స్పెషల్ ఇన్వైటీ, నెల్లూరు

తదితరులు వివిధ సమస్యలపై ప్రసంగించారు.

సమావేశంలో ఈ క్రింది తీర్మానాలు ఏకగ్రీవంగా ఆమోదించబడినవి

1) జిల్లా కలెక్టర్ల వేధింపులపై ప్రభుత్వానికి నివేదించాలి.
2) ఎమ్‌జిఎన్‌ఆర్‌ఇజిఎస్‌లో 3% అడ్మిన్ నిధులతో నియమించుకొనే టెక్నికల్ అసిస్టెంట్ల కై ఇఎన్‌సి ద్వారా విధివిధానాలు ఇప్పించాలి. ప్రతి ఎ.ఇ.కి శాశ్వత ప్రాతిపదికన ఇద్దరు సైట్ ఇంజనీర్లను నియమించాలని ప్రభుత్వాన్ని కోరాలి.
3) ఫీల్డులో పనిచేస్తున్న ఇంజనీర్లందరినీ బయోమెట్రిక్ / ఐరిస్ అటెండెన్సు నుండి మినహాయించాలని ప్రభుత్వాన్ని కోరాలి.
4) ఎ.ఇ.లందరికీ ప్రతి నెలా జీతంతో పాటు విధిగా ఎఫ్‌టిఎ చెల్లించేందుకై ప్రభుత్వాన్ని కోరాలి. ఎమ్‌జిఎన్‌ఆర్‌ఇజిఎస్ పనులు చూస్తున్న ఎ.ఇ.లందరికీ ప్రతి నెలా రూ. 3000 చొప్పున టి.ఎ. చెల్లించాలి.
5) ప్రస్తుతం మంజూరైన పోస్టులు తగ్గనివ్వకుండా పిఐయు / పిఆర్ఐ డివిజన్లలోని ఇంజనీర్లను కలిపివేసి సమాన పనిభారం కల్పించాలి.
6) ప్రతి ప్రాథమిక సభ్యుడు విధిగా ప్రతినెలా రూ. 200 సభ్యత్వ రుసుంను నవంబర్ 2016లోగా కట్టించే విధంగా జిల్లా బాధ్యులు కృషి చేయాలి.

**ప్రధాన కార్యదర్శి** **అధ్యక్షుడు**

ఈ ప్రతులను:

- ఆఫీసు బేరర్లు / ఇ.సి. మెంబర్లు / ప్రత్యేక ఆహ్వానితులకు పంపడమైనది.
- సంఘం వెబ్‌సైట్ www.apprdea.orgలో ఉంచబడెను.